# మనము యేసుకు లోబడాలి

**విధేయులైన యేసు శిష్యులుగా ఉండాలని పిల్లలకు బోధించండి.**

**ప్రార్థన :** "పరలోకమందున్న మా తండ్రీ, పిల్లలు యేసును ప్రేమించడానికి మరియు ఆయనకు లోబడడానికి ఈ అధ్యయనం సహాయపడేలా చేయండి. యేసు పరిశుద్ధ నామంలో అడుగుతున్నాము తండ్రీ" ఆమెన్!

పిల్లల వయసులు మరియు అవసరతలకు తగిన అభ్యాస కార్యక్రమాలను ఎన్నుకొండి.

ఒక విద్యార్థి లేదా టీచర్ **మత్తయి 7:24-29** నుండి బుద్ధిలేని మరియు బుద్ధిగల నిర్మాణకుల కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి.

యేసు బోధనలకు ఇద్దరు వ్యక్తులు వేరువేరుగా స్పందించినప్పుడు ఏం జరిగిందో జాగ్రత్తగా వినమని పిల్లలకు చెప్పండి.

**పిల్లలను ఈ క్రింది ప్రశ్నలడగండి :** ప్రతి ప్రశ్న తర్వాత జవాబు ఇవ్వబడింది.


ఎటువంటివారు బుద్ధిగలవారు? *(24వ వచనం చూడండి)*

యేసు మాటలకు మనమేవిధంగా స్పదించాలి? *(24వ వచనం చూడండి మనమేం చేయాలని యేసు చెప్పాడో అవి చేయడం ద్వారా మనం ఆయనకు లోబడి ఆయన మాటలను ఆచరించాలి)*

ఎటువంటివారు బుద్ధిలేనివారు? *(26వ వచనం చూడండి)*

బుద్ధిలేని వ్యక్తి ఇల్లు ఎందుకు కూలిపోయింది *(27వ వచనం చూడండి)*

యేసు బోధించే విధానం చూసి జనసమూహాలు ఎందురు ఆశ్చర్యపడ్డారు? *(28వ వచనం చూడండి. యేసు అధికారంతో బోధించాడు)*



**ఇసుకమీద కట్టబడిన యిల్లు**

మత్తయి 7:24–29 నుండి, బుద్ధిగలవాడు మరియు బుద్ధిలేనివాని కథను నాటికగా ప్రదర్శించండి. పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో సంప్రదించి తగిన ఏర్పాట్లు చేయండి. పిల్లలు నాటిక ప్రదర్శనను అభ్యాసంచేసేటప్పుడు వారితో మీ సమయం గడపండి.

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** ఈ క్రింది పాత్రలు ధరించాలి.

- **కథకుడు.** కథకుడు కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో మరియు ఏంచేయాలో జ్ఞాపకంచేయాలి.
- **యేసు**

**చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

- **బుద్ధిగలవాడు**
- **బుద్ధిలేనివాడు**
- **తుఫాను** (చాలా మంది పిల్లలు)

**కథకుడు :** 24–25 వచనాల నుండి కథలోని మొదటి భాగం చెప్పి "యేసు ఏమమంటున్నాడో వినండి" అనాలి.

**యేసు :** ఒకవేళ మీరు నేను చెప్పిన మాటల ప్రకారంచేస్తే బుద్ధిగల వానిని పోలి ఉంటారు.

**బుద్ధిగలవాడు :** ఇటుకలు లేదా రాళ్ళు ఒకదానిపై ఒకటి పేర్చి "నేను ఈ బండ మీద ఇల్లు కడుతున్నాను. యేసుకు లోబడుతున్నాను".

**తుఫాను :** పేర్చిన రాళ్ళపై ఊదుతారు (వాటిని పడేయరు)

**కథకుడు :** 25–29 వచనాల నుండి కథలోని రెండవ భాగం చెప్పి "యేసు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**యేసు :** మీరు నా మాటలను కేవలం వినే వారైతే ఈ బుద్ధిలేనివాన్ని పోలి ఉంటారు.

**బుద్ధిలేనివాడు :** గదిలో ఇంకొక వైపుకు వెళ్ళి ఇటుకలను ఒకదాని మీద ఒకటి పేర్చి "నేను యేసు చెప్పే మాటలను ఊరికే వింటాను. వాటి ప్రకారం చేయను. ఈ ఇసుక మీద ఇల్లుకడతాను. అది చాలా సులభం.

**తుఫాను :** ఇటుకలను పడదోస్తారు. "ఎంత విచిత్రం!" ప్రజలు తనకు లోబడాలని యేసు కోరుతాడు. ఇతర బోధకులు ప్రజలు తమ బోధ వింటే చాలనుకొంటారు.

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దలనడగవచ్చు.

**పిల్లలనడగండి :** మన మాయనకు విధేయులమై చేయాలని యేసు మనకు ఆజ్ఞాపించిన కొన్ని విషయాలేమిటి? (పిల్లలు ఉదాహరణలివ్వాలి)



**బండమీద కట్టబడిన ఇల్లు**

"మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలు గైకొందురు" (యోహాను 14:15) అని యేసు చెప్పిన మాటలను వివరిస్తూ పెద్ద పిల్లలు ఒక పాటను, లేదా కవితను లేదా ఒక కథను వ్రాయాలి. లేదా పటాలు గీయవచ్చు.

బండమీద కట్టబడిన ఇంటి పటాన్ని గీయండి. దానిని చూపిస్తూ పిల్లలను కూడా గీయమని చెప్పండి.

- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.
- తర్వాత వచ్చే ఆరాధన సమయంలో పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించి, యేసు చెప్పిన మాటలకు లోబడి వాటిని ఆచరణలో ఎలా పెట్టాలో ఈ పటం వివరిస్తుందని చెప్పాలి. విశ్వాసలు కేవలం ఆయన మాటలను వినడమే కాదు. వాటి ప్రకారం చేయాలని చెప్పాలి.

లూకా 11:28 కంఠస్థం చేయండి.

కవిత : కీర్తన 18:2, 7, 15 మరియు 16 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున నలుగురు పిల్లలు కంఠతా చెప్పాలి. వారు ఈ వాక్యాలను పెద్దల ముందు కూడా చెప్పవచ్చు.

ప్రార్థన : ప్రభువా, మేము నీ మాటలు వినాలని ఇష్టపడుతున్నాం వాటి ప్రకారం చేయాలని కూడ కోరుకొంటున్నాం. మేము బుద్ధిగలవానివలె మా జీవితాలకు పునాదియైన బండమీద, అంటే నీ మీద మా జీవతాలను కట్టుకోవాలని ఆశిస్తున్నాం. ఏ తుఫాను కాని ఏ సమస్య కాని లేదా ఏ శ్రమ కాని ఎప్పటికీ తీసివేయలేని నిత్యజీవాన్ని మా కిచ్చినందుకు వందనాలు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net